రాజీ

ఉదయం నుంచీ ఒకటే వర్షం. ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. రోడ్లన్నీ నీళ్ళతో నిండిపోయాయి.

భవాని కిటికీ దగ్గర కూర్చుని ఇంటిబయట ప్రవహిస్తున్న వర్షపు నీటిని చిన్నపిల్లలా మైమరచి చూస్తోంది. ఇప్పుడే కాదు, చిన్నప్పటినుంచీ కూడా అదే కిటికీ దగ్గర కూర్చుని ధారగా కురుస్తున్న వర్షం చూడడ మంటే ఇష్టం భవానికి. ఎందుకో తెలీదు. ఈ విషయం చెప్పినప్పుడల్లా తన స్నేహితురాలు ఇందిర ఆశ్చర్యపోతుండేది.

''అదేమిటి? వర్షం అంటే ఇష్టపడేవాళ్ళని నిన్నొక్కర్తెనే చూశాను'' అనేది ఆశ్చర్యంగా చూస్తూ. నిజానికి దానికి మాత్రం వర్షమంటే చెడ్డ చిరాకు.

కొద్దిపాటి వర్షం కురిసినా ''అబ్బ! పాడువాన! ప్రాణం తీసేస్తుంది!'' ఒకటికి పదిసార్లు విసుక్కుంటుండేది.

భవాని ఆలోచనలన్నీ ఇందిర మీదకి మళ్ళాయ్ - సరిగ్గా నాలు గేళ్ళయింది దానికి పెళ్ళై. భర్తతో వైజాగ్‌లో వుంటోందిప్పుడు. అప్పు డప్పుడూ తనకి ఉత్తరాలు రాస్తూనే వుండేది. ఆమె రెండోసారి గర్భ వతిగా వున్నప్పుడాఖరి ఉత్తరం రాసింది. అంతే! ఆ తరువాత ఉత్తరం లేదు. బహుశా ఈ పాటికి ఏ పాపనో, బాబునో కని, చూసుకొని మురిసి పోతుంటుంది. నిరాశగా నవ్వుకొంది భవాని. తనకు కూడా నాలుగేళ్ళ క్రితమే వివాహమై ఉంటే తనూ ఇద్దరు పిల్లల తల్లి అయ్యేది. తనూ ఓ

ముద్దుల పాపనెత్తుకొని ముద్దాడుతూండేది. ఎందుచేతో తెలీదు. కాని, తనకి చిన్న పాపాయిలంటే ఎంతో ఇష్టం. కనబడ్డ పాపాయినల్లా వదలకుండా ముద్దాడుతుంటే బంధువులంతా "నీకూ ఓ రోజు పాపాయి పుడుతుందిలే" అంటూ పరిహాసించేవాళ్ళు. పైకి వాళ్ళలా అన్నందుకు బుంగమూతి పెట్టినా, లోలోపల ఆ మాటలు ఆనందాన్ని కలిగించేవి. నిజంగానే "ఓ పాపని కని తన కోరిక తీర్చుకునే రోజెప్పుడు వస్తుందో'' అని కలలు కనేది. కాని తను దురదృష్టవంతురాలు. అందుచేతే తన చదువూ ఆగి పోయింది. తనకు వేలకి వేలు పోసి వివాహం చేసే స్తోమత తల్లితండ్రులకు లేకపోవడంతో పెళ్ళి కాలేదు. ధ్యేయం లేని జీవితం గడుపుతున్నట్లని పిస్తోంది తనకి.

వర్షం తగ్గింది. సన్నని తుంపర పడుతోందంతే. రోడ్డుమీద మళ్ళీ రాకపోకలు మొదలయినాయ్. పిల్లలు కొంతమంది ఇంటిముందు నిలిచిన మోకాటిలోతు నీళ్ళలో ఉత్సాహంగా ఆడుస్తూ గెంతుతున్నారు. ఆ నీళ్ళ లోనే నెమ్మదిగా వచ్చి మెట్ల ముందాగిన రిక్షాని ఆశ్చర్యంగా చూసింది భవాని. ఈ వర్షంలో తమింటికి వచ్చేరెవరై ఉంటారు?

వర్షం పడకుండా అడ్డుకట్టి కట్టిన కాన్వాస్ గుడ్డని తొలగించుకొని దిగి నుంచున్న ఇందిరను, ఆమె రెండేళ్ళ కొడుకుని చూసి ఉప్పొంగి పోయింది భవాని.

ఒక్క వుదుటున లేచి బయటకు పరుగెత్తిందామె. ఓ చేత్తో పాప నెత్తుకొని, మరో చేత్తో బాబును నడిపించుకుంటూ లోపల కొస్తున్న ఇంది రని "నీకు నూరేళ్ళాయుష్షే!" అంటూ ఆనందంగా పలుకరించింది భవాని.

"ఎందుకనో?"

"ఇప్పుడే నిన్ను తలుచుకొన్నాను. ఇంతలో రిక్షా దిగావ్! ఇంతకూ ఎపుడూ రావడం?" అడిగింది భవాని.

''మా అత్తగారి వూరెళ్ళి వారమయ్యింది. అక్కడి నుంచి నిన్ననే మా అమ్మ వాళ్ళింటికి వచ్చాను.'' నవ్వుతూ అంది ఇందిర.

ఆమె చేతిలోని పాపనందుకొని ముద్దు పెట్టుకొంది భవాని. తెల్లగా, బొద్దుగా ఎంతో ముద్దొస్తుంది పాప.

''దీన్ని నేను వుంచుకుంటానేః'' పాపాయిని గుండెలకు హత్తుకొంటూ అంది భవాని.

''దీన్ని చూస్తే ఇలాగే అంటావని నేను ముందే అనుకొన్నాను.'' నవ్వుతూ అంది ఇందిర.

ఇద్దరూ లోపలికి నడిచి కుర్చీలో కూర్చున్నారు.

"పెళ్ళెప్పుడేః త్వరగా చేసుకుంటే నువ్వూ ఓ పాపని కనెయ్యొచ్చుగా!" అడిగింది ఇందిర మాటల్లో.

"అవున్లే, అదేదో సామెత చెప్పినట్లుంది." నవ్వేస్తూ అంది భవాని పాప తల్లి చంకలోంచి ముందుకు వంగి బాబు చేతిలో ఉన్న బొమ్మ కావా లని మారాం మొదలుపెట్టింది.

"నాకేం! నేనివ్వను." బాబు పెంకిగా అన్నాడు.

పాప ఏడుపు మొదలుపెట్టింది.

"పాపాయి చిన్నది కదమ్మా! ఆ బొమ్మ ఇచ్చేసెయి. మనమ ఇంకోటి కొనుక్కుందాము." లాలించి ఆ బొమ్మని తీసుకుని పాపాయి కిచ్చింది ఇందిర.

"అన్నిటికీ పేచీయేనే ఇద్దరితోనూ! వాడికేదైనా కొనిస్తే ఇ గొడవ, దీనికేదైనా కొనిస్తే వాడు గొడవ." నవ్వుతూ అందామె.

"చిన్నప్పుడు ఎవరు మాత్రం పోట్లాడుకోరే!" భవాని మామూలుగ అయితే అనేసింది... కానీ, వెంటనే ఆమెకు తన చిన్నతనం తక్కు కళ్ళముందు కొచ్చింది.

తానూ అక్కయ్య రమణి ఇద్దరూ ఇద్దరే పిల్లలు తమ తల్లిదండ్ర లకు. కానీ, తమాషా ఏమిటంటే తానెప్పుడు అక్కయ్య వస్తువులు కావాలి గొడవ చేసేది కాదు, వద్దని ఏడుస్తుండే. దానికి కారణం ఉంది.

అయిదో క్లాసు వరకూ తనకు ఊహ సరిగ్గా తెలియదు. అంతవరక అక్కయ్యకు బిగుతైన బట్టలు తను వేసుకుంటూ వచ్చింది. అక్కయ్య చిన్నవైన చెప్పులు తనే వేసుకోవాలి. అక్కయ్యకి కొత్త రిబ్బన్లు కొంటే తనకి అక్కయ్య వాడిన పాత రిబ్బన్లు వచ్చేవి.

తన తల్లిదండ్రులలా చేయడానికి కారణం తన మీద ప్రేమ లే కాదు, అయిష్టమూ కాదు, అక్కయ్యంటే ఏ పక్షపాతమూ లేదు. కేవలమ ఆర్థిక పరిస్థితులే అలాంటి పద్ధతులకు పురిగొల్పినయ్.

అయిదో క్లాసు పాసయింతరువాత మొదటిసారిగా గొడవ చేసింది ఆరో క్లాసులో మిగతా పిల్లలందరిలాగానే తానూ కొత్త పుస్తకాలు కొనుక్కో వాలని ఉవ్విళ్ళూరింది.

తీరా నాన్న అక్కయ్య పుస్తకాలే మళ్ళీ బైండ్ చేయించి తీసుకొచ్చేసరికి తనకి ఉక్రోషం ముంచుకొచ్చింది.

"నాకు కొత్త పుస్తకాలు కావాలి. ఈ పాతవి వద్దు" అంటూ మారాం చేసింది.

తనకి బాగా గుర్తుందా రోజు.

తల్లీతండ్రీ బ్రతిమాలారు, బుజ్జగించారు. ఇన్ని చేసినా తనూరు కోలేదు. ఆ రాత్రి అన్నం తినకుండా ఏడుస్తూ కూర్చుంది. చివరికి విసిగి పోయిన తల్లి తనని చావు దెబ్బలు కొట్టింది. ఆ తరువాత ఆమె కూడా ఏడ్చేసింది అంతగా కొట్టినందుకు.

చివరికి రాజీపడకా తప్పలేదు, ఆ పాత పుస్తకాలు చదవకా తప్ప లేదు.

ఆ సంవత్సరం దీపావళి పండక్కి మళ్ళీ - అక్కయ్యకి కొత్త గౌను, తనకి అక్కయ్యకి బిగుతైన పాత గౌను. అందరి పిల్లల్లాగానే కొత్త బట్టలు తొడుక్కోవాలన్న వుత్సాహం నీరు కారిపోయింది.

ఆరోజు అంతా ఏడుస్తూ కూర్చుంది. పాత గౌను విసిరి కొట్టింది.

తల్లిదండ్రులు మామూలుగానే బ్రతిమాలారు. ఆ గౌను కాస్త ఇరుకై నదీ, ఇంకా ఏ మాత్రం చిరగనిదీ కావడంతో తనెంత గొడవ చేసినా దాన్నే వేసుకొమ్మన్నారు. ఆ రోజు రాత్రి తనకి అన్నం లేదు.

ఆ తర్వాత మామూలే! రాజీ పడిపోయింది పాత గౌనే వేసుకొని స్కూలుకెళ్ళింది. ఆ తర్వాత అవేకావు. ప్రతి విషయంలోనూ-అక్కయ్య పావడాలూ, లంగాలూ, చీరలూ, జడకుప్పెలూ, గాజులూ- అక్కయ్య పెళ్ళయ్యే వరకూ అన్నిటికీ రాజీపడాల్సి వచ్చింది. కోరికలకు కళ్ళాలు వేయాల్సి వచ్చింది.

అక్కయ్య అత్తగారింటికి ఎప్పుడు వెళ్ళిపోతుందా! అని వేయికళ్ళతో ఎదురు చూసింది తను. ఆమె వెళ్ళిపోతే ఇంట్లో తనొక్కర్తే. అపుడు తనక్కావలసినవన్నీ కొత్తవే కొనుక్కోవచ్చు. కొనగలిగే తాహతు లేక

పోతే కొనకుండా వూరుకోవచ్చు. అంతేగాని పాత వ
అవసరం ఇక వుండదు.

రమణ అత్తవారింటికి వెళ్ళిపోయింది. తనెంతో చూసిన ఆ రోజు తనకెందుకో వుత్సాహాన్ని కలిగిం నిర్లిప్తత. తీరా ఆమె వెళ్ళిపోయాక కోరికలే లేకుం

కొత్త బట్టలు, కొత్త గాజులు, కొత్త సవ కొనుక్కోవాలన్న తన కోరిక, వుత్సాహం అంతులేకు

ఆ వయస్సు వేరు, ఆ ముచ్చట్లు వేరు. ముచ్చట్లు ఆ వయస్సులోనే జరగాలి. ఈ వయస ఈ వయస్సులో జరగాలి... ఏమిటి ఆలోచనలో అడిగింది ఇందిర.

చటుక్కున స్పృహలోకొచ్చింది భవాని. త సిగ్గేసింది. "అలా డాబా మీదకి వెళ్ళికుర్చుందాం ప తగ్గిపోయిందిగా!" ఉత్సాహంగా అంది ఇందిర. చేరుకున్నారు.

చదువుకొనే రోజుల్లో ఇద్దరూ ఎన్నో సాయం కబుర్లు చెప్పుకుంటూ గడిపారు. తను అస్సలు అక్కయ ఇందిర తనని "సెకండ్ హాండ్" అని ఏడిపిస్తుండే

సాయంత్రపు నీరెండ కాస్తోంది, ఓ పక్క ధనుస్సు... "ఏమే సెకండ్ హాండ్! ఏంటి విశేషాలు? నవ్వుతూ.

భవానికూడా నవ్వు వచ్చింది.

"ఇపుడు నేను సెకండ్‌హాండ్‌ని కాదు లేవే పోయిందిగా!"

"అవునే! మీ అమ్మా నాన్నలకి నువ్వింకా కనబడుతున్నవా ఏంటి ఖర్మ-పెళ్లెప్పుడు చేస్తారంట?

చూస్తూనే వున్నారే - కట్నాలకి తూగలేక-

"ఓహో" అర్థమైందన్నట్లు తలెగరేసింది ఇందిర.

"పోనీ, ఎవర్నైనా ప్రేమించి పెళ్ళి చేసుకోలేకపోయావా?" నవ్వుతూ మళ్ళీ తనే అడిగింది.

భవాని వులిక్కి పడింది.

"ఏమే! ఈ మాటలు వూరికే అన్నావా? లేకపోతే నా గురించి ఎవరైనా ఏమైనా చెప్పారా?" చకితురాలై అడిగింది భవాని

"అంటే నిజంగానే ఏమయినా గొడవుందా ఏంటి?" నవ్వేస్తూ అంది ఇందిర.

భవాని నవ్వింది.

"నీతో ఓ విషయం చెప్పాలే!" తటపటాయిస్తూ అంది.

"ఏమిటి?"

"ఓ చిన్న ప్రేమ కథ."

"ప్రేమ కథా! ఎవరిది?"

"నాదే..." సిగ్గుపడిపోయింది భవాని.

"అమ్మదొంగ! ఇంతసేపు నాదగ్గర దాచేవన్నమాట! ఎవరతను?"

"అడుగో ఆ డాబాలేదు - అందులో అద్దెకి దిగారు ఈ మధ్యే - "

"ఎదురింటి అబ్బాయన్నమాట! బావుంది. ఏమైనా వుద్యోగం చేస్తున్నాడా?"

"స్టెనోగా వర్క్ చేస్తున్నాడు."

"ఇద్దరికి ఎలా కలిసింది?"

"ప్రతిరోజు సాయంత్రంపూట డాబామీద కాసేపు కూర్చోవడం అలవాటై పోయింది కదా! అతనూ అదే సమయానికి వాళ్ళ డాబామీద కనిపించడం మొదలుపెట్టాడు. అంతే! అది చాలా దూరం వచ్చేసింది."

"మరయితే పెళ్లెప్పుడు?"

"అక్కడే వచ్చి పడింది గొడవ."

"అదేం...?"

"మామూలు అన్ని మధ్యతరగతి కుటుంబాలకి అతనికీ వున్నాయి-పెళ్ళికాని చెల్లెళ్ళు, కట్నాలివ్వలేని వగైరా, వగైరా."

"మరేం నిర్ణయించుకున్నారు?"

"పరిష్కారం ఇద్దరివల్లా కాక అలా గాలికొదిలే

"బావుంది." నిట్టూరుస్తూ అంది ఇందిర.

మరి కాసేపు కూర్చొని బయల్దేరింది ఇందిర. ఆ

వరకూ వచ్చింది భవాని.

"ఇంక వెళ్తానే-నీ పెళ్ళికి పిలవడం మరచిపో

సంగా అందామె.

"బావుంది. పెళ్ళి పెద్దవే నువ్వైతే మరచి పో

ఇందిర వెళ్ళిపోయింది.

వెళ్ళిన రెండు నెలలకి ఆమెకు భవాని పెళ్ళి శుభ

* * *

"పాడు వర్షం-మీ అక్కయ్య పెళ్ళికి ఇలాగే కు

అంది శాంతమ్మ. భవాని కిటికీ దగ్గర కూర్చొని బయ

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని చూస్తోంది. పి

నిండిపోయింది. వర్షం మూలాన వివాహాని కెక్కువ

రాలేదు. వచ్చిన వాళ్ళలో చాలామంది సూత్రధారణ

పోయారు.

భవాని అలా చూస్తుండగానే చీకటి పడింది.

అక్కయ్య పిల్లలు ఆడుకుంటున్నారు కాబోలు. హడావిడిగా వుంది.

"భవానీ! ఇంకా అలానే కూర్చున్నావా? ఇది మొదటి రాత్రి అన్న సంగతి మర్చిపోయావా ఏంటి ఖర్మ! ఇలారా - జడవేస్తాను." పిన్ని వచ్చి ఆమెను చెయ్యిపట్టుకు లాక్కుపోయింది.

మరికొద్ది సేపట్లో ఆమె అలంకరణ పూర్తయింది.

"పిన్నీ! ఎక్కడికెళ్తున్నావ్, సినిమాకా?" భవానున్న గదిలోకొచ్చి అడిగాడు అక్క మూడేళ్ళ కొడుకు.

''కాదురా! ఎక్కడికీ వెళ్ళడం లేదు.'' జీవంలేని నవ్వుతో వాడిని దగ్గరకు తీసుకొంది భవాని. ఆమె చేతుల్ని సున్నితంగా విడిపించుకుని వాడు మళ్ళీ మిగతా పిల్లలతో ఆడుకోడానికి తుర్రుమన్నాడు.

టైమ్ గడచిపోతోంది. అంత చీకట్లోనూ వర్షం పడటం కనబడుతూనే వుంది భవానికి. ఆమెకు తెలియకుండానే కళ్ళవెంట నీళ్ళు ధారగా కారిపోతున్నాయి. అలా ఎంతసేపు గడచిపోయిందో కూడా తెలీదు.

"పద" అంటూ ఒకరు ఆమెని శోభనపు గదిలోకి తీసుకెళ్ళారు. తలుపులు మూసుకుపోయినయ్.

"రా భవానీ!" ఇలా వచ్చి కూర్చో..." అని భుజంమీద చెయ్యి వేసి అన్నాడు రాజారావు.

మంచంమీద అతని ప్రక్కనే కూర్చుండిపోయింది భవాని. ఆమెను దగ్గరకు లాక్కుని పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడతను. భవానిలో ఆ చర్య ఎలాంటి చలనాన్నీ కలిగించలేదు.

''అలా వున్నావేం భవానీ! చేసుకున్న పెళ్ళికి పశ్చాత్తాపపడడం లేదు కదా? నిజానికి అసలు ఈ వివాహం నాకూ ఇష్టంలేదు భవానీ! కానీ పిల్లల కోసం. అదీ నువ్వైతేనే వాళ్ళ ఆలనా పాలనా బావుంటుందని మీవాళ్ళు బలవంతం చేసేసరికి..."

''లేదు బావా? లేదు...'' తడబడింది భవాని.

"పశ్చాత్తాప పడ్డా లాభమేముంది బావా! అక్కయ్య కోసం ఏర్పరచిన వస్తువులే నాకు దక్కాలని దేవుడు నా నుదుట రాశాడు. ఆఖరికి భర్త కూడా అక్కభర్తే! అందుకేనేమో అక్కయ్యని ఆయుష్షు తీరకుండానే తీసుకెళ్ళిపోయాడు." అనాలనుకున్న మాటలు పెదాలు దాటి బయటికి రాకుండానే ఆగిపోయాయి భవానికి.

"నీకో విషయం చెప్పాలి భవానీ!"

తలెత్తి అతని వంక చూసింది.

"చెప్పు బావా! ... "

"నీకే విధమైన లోటూ చేయను భవానీ! మీ అక్కయ్యనెంతో అపురూపంగా చూసుకున్నాను. ఎన్నో విలువైన వస్తువులు కొన్నాను. అవన్నీ ఇపుడు నీవే! కానీ ఒకే ఒక్క విషయంలో నీకన్యాయం చేశాను భవానీ! అదీ కావాలని చెయ్యలేదు. మీ అమ్మా నాన్నగార్ల కోరిక మీదే దాచానా విషయం..."

భవాని వూపిరి బిగపట్టి వినసాగింది,

"ఇద్దరు పిల్లలు పుట్టగానే నేను ఆపరేషను చేయించుకున్నాను భవానీ! ఇంతలోనే ఇంత ఘోరం జరిగిపోతుందని ఏనాడూ వూహించలేదు. ఇంక ఆ పిల్లలే నీ పిల్లలు. ప్రతి స్త్రీ మాతృత్వాన్ని కోరుకుంటుందనీ, తన కన్న పిల్లల్ని పెంచాలన్న మమకారం ఆమెకుంటుందనీ..."

భవాని నిశ్చేష్టురాలైపోయింది గాని వెంటనే తేరుకుంది.

"ఫరవాలేదు బావా! నేనేం బాధపడడంలేదు. జీవితంతో రాజీ పడడం చిన్నప్పుడే నేర్చుకున్నాను. చిన్నప్పటినుంచీ అంతే బావా! అక్కయకి సంబంధించిన వస్తువులన్నింటికీ నేనే వారసురాల్ని. ఆఖరికి ఇపుడు అక్కయ్య భర్త, పిల్లలకి కూడా" ఆమె దుఃఖం ఆగలేదు.

అతని కౌగిట్లో కరిగిపోయి ఉప్పెనలా ఏడ్వసాగింది.

(మార్చి 1979 - యువ)